విశాలాంధ్ర గుంటూరు జిల్లా

సహనానికి ప్రతీక రంజాన్ మాసం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ధర్మం, దానం, క్రమశిక్షణ, సహనం నేర్పేదే రంజాన్ మాసమని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా అన్నారు. ప్రతి ముస్లిం సోదరుడు రంజాన్ నెల 30రోజులు పాటు కఠిన ఉపవాసం పాటిస్తూ నియమ నిబంధనలతో జీవన విధానం కొనసాగిస్తారన్నారు. శుక్రవారం 12వ డివిజన్ లాలాపేటలో సయ్యద్ కరామత్ ఆధ్వర్యంలో గంజి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్తఫా మాట్లాడుతూ సాయంత్రం వేళలో ఉపవాసం విరమిస్తూ పండ్లు, ఫలాలు, గంజి వంటి తేలికపాటి ఆహార పదార్థాలు తీసుకుంటారని వివరించారు. సయ్యద్ కరామత్, మూసా, తాజు, ఖాదర్, డివిజన్ కార్పొరేటర్ ఖాజామొహిద్దీన్ చిష్టి పాల్గొన్నారు.

మండలంలో రీ సర్వే ప్రారంభం

విశాలాంధ్ర-పొన్నూరు : మండలంలో శుక్రవారం తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు-భూ రక్ష పథకం రీసర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల పరిధిలోని కొండమూడి, దండమూడి గ్రామాల్లో రీ సర్వేలో భాగంగా ఫ్ల డ్రోన్‌ను ప్రారంభించాడు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. మండలంలోని భూ సమస్యలు ఈ సర్వే ద్వారా పరిష్కరించబడతాయని తెలిపారు. మండల రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని రీ సర్వే సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పొన్నూరు సర్వేయర్ సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా ఆకుల

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా పట్టణానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు ఆకుల వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 ఆదివారం మార్కెట్ కమిటీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరుగుతుందని ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యుడు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మాజీ హోం శాఖ మంత్రి మేకతోటి సుచరిత, వైసీపీ నాయకులు పాల్గొంటారని తెలిపారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ నియామకానికి ప్రోత్సహించిన పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అమరావతిరోడ్డులో ఉన్న హిందూ ఫార్మసీ కళాశాలలో చెన్నైలోని ఒమేగా హెల్త్ కేర్, రాజమండ్రిలోని ఓరియన్ సొల్యూషన్స్ వారు శుక్రవారం సంయుక్తంగా నిర్వహించిన మెడికల్ కోడర్స్ జాబ్ మేళాకు విశేష స్పందన లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా ఆయ సంస్థల నుంచి విచ్చేసిన హెచ్‌ఆర్ మేనేజర్ విజయన్ శేఖర్, ధరుణ్, కె.వికాస్, టీనాలను పరిచయం చేశారు. అనంతరం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్ మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు మొత్తం 163మంది విద్యార్థులు పాల్గొన్నారని, వారిలో 100 మంది విద్యార్థులు వ్రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. వీరందరికీ ఫైనల్ ఇంటర్వ్యూ వచ్చే నెలలో ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తారని, ఉత్తీర్ణత సాధించిన వారికి నియామక పత్రాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, ప్లేస్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మ శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-మంగళగిరి : క్షయ వ్యాధిపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని డాక్టర్ వి.రాజేష్ అన్నారు. ప్రపంచ టీబీడే సందర్భంగా శుక్రవారం మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంలోని డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహనా సదస్సులో డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధికి సంబంధించిన అన్ని పరీక్షలతో పాటు ఉచితంగా చికిత్స అందిస్తున్నామని, మందులు వాడితే క్షయ వ్యాధి పూర్తిగా తగ్గుతుందన్నారు. జాయిన్ హ్యాండ్స్ టూ ఎండ్ టీబీ అనే నినాదంతో క్షయ వ్యాధి నిర్మూలనకు అందరితో కలిసి పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో క్షయ వ్యాధి నివారణే మన జీవిత ఆశయమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ కె.లక్ష్మీ మనోహర్, ఏఎన్ఎంలు పీపీసీ వాణి, ఎం.కృపమ్మ, యు.అరుణకుమారి, వి.జయశ్రీ, పి.గీత, కె.ఝాన్సీరాణి, పి.భువనేశ్వరి, ఎం.శశి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లింలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం..

విశాలాంధ్ర-గుంటూరు : జనసేన పార్టీ మూల సిద్ధాంతాల్లోనే కులాలను కలిపే ప్రణాళిక, మతరహిత రాజకీయ ప్రస్తావన ఉందని, ముస్లిం సమాజాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామంటూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యల పట్ల ముస్లిం సమాజం జనసేన వెంట నడిచేందుకు సమాయత్తం అవుతుందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. పార్టీ 22వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీనివాసరావుతోటలోని పీర్లచావిడి సెంటర్‌లో 'పవన్ భయ్యా మీతోనే మేము' గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి రాజకీయ నేతలు ప్రజలను కులాలు మతాల వారిగా విడగొట్టి వారిమధ్య కుంపట్లు రాజేసి తమ రాజకీయ చలి కాచుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్ కులాలను కలిపే విధంగా మతరహిత రాజకీయ వ్యవస్థ స్థాపనే లక్ష్యంగా కృషి చేయటం పట్ల యావత్ ప్రజానీకం హర్షం వ్యక్తం చేయటం ఎంతో ముదావహం అన్నారు. పవన్ కళ్యాణ్ ఇచ్చిన భరోసా మేరకు ముస్లింల భద్రతకు, సంక్షేమానికి ఎవరు హాని తలపెట్టినా ఎంతటి వారినైనా సహించేది లేదన్నారు. ముస్లింల జీవన ప్రమాణాలపై పవన్ కళ్యాణ్ సమగ్ర నివేదిక తెప్పించుకుంటున్నారన్నారు. ముస్లిం మైనారిటీలు అన్ని విధాలా అభివృద్ధి సాధించేలా పవన్ కళ్యాణ్ ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆళ్ళ హరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మెహబూబ్ బాషా, బండారు రవీంద్ర, రజాక్, సయ్యద్ రఫీ, మొహమ్మద్ యూసఫ్, షేక్ నాగూర్, మదార్, నాగూర్ బాబు, రామిశెట్టి శ్రీనివాసరావు, శెట్టి శ్రీను, సోమి ఉదయ్, బల్లాల హేమంత్, బద్రిశెట్టి కుమారస్వామి, భలే ప్రభాకరరావు, అలా గోవింద్, నండూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

సమర్థ వినియోగ సూత్రాలు పాటిస్తేనే నేటి, రేపటి తరానికి నీటి భరోసా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భవిష్యత్తులో నీటి కొరత పెరగకుండా ప్రతి ఒక్కరూ అవసరాలకు అనుగుణంగా నీటి పొదుపుగా వాడుకోవాలని నీటి విషయాల విశ్లేషకులు ఆర్‌వీ సింగరయ్య సూచించారు. ప్రతి ఒక్కరికీ సురక్షితమైన తాగునీరు సులువుగా అందుబాటులో ఉండేలా స్థిరమైన పరిష్కారాలను కనుగొనటం చాలా అవసరమని, సమర్థ వినియోగ సూత్రాలు పాటించి నేటి, రేపటి తరానికి నీటి భరోసా ఇవ్వాల్సి ఉందన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'నీటి సంరక్షణ ప్రజల ప్రభుత్వాల బాధ్యత'అనే అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సింగరయ్య మాట్లాడుతూ బాధ్యతాయుత వినియోగం అందరి విద్యుక్త కర్తవ్యం కావాలన్నారు. నీటి అవసరం ఎక్కువగా ఉండే కర్మాగారాలు విచక్షణతో సమర్థంగా దానిని వినియోగించుకుని వ్యర్థ జలాలను శుద్ధి చేసి పునర్వినియోగంలోకి తేవాలని కోరారు. పర్యావరణ ప్రచారకులు ఆర్.వెంకటరత్నం మాట్లాడుతూ నీటి సరఫరా పారిశుద్ధ్య వ్యవస్థల కోసం మౌలిక సదుపాయాలపై పెట్టుబడి, నీటి నిర్వహణను మెరుగుపర్చటం అత్యావశ్యకమన్నారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ కురిసే ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి సమర్థంగా వినియోగించటం, విస్తృతంగా మొక్కలను పెంచటం వంటివి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ గల్లా జయదేవ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ జన్మదిన వేడుకలు శుక్రవారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ఎంపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రవణ్ కుమార్, గుంటూరు పశ్చిమ, తూర్పు ఇన్‌చార్జిలు కోవెలమూడి రవీంద్ర, నజీర్ అహ్మద్, టీడీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర సమస్యల మీద ఏప్పటికప్పుడు పార్లమెంట్లో గళం విప్పుతూ గుంటూరును అభివృద్ధి పథంలో తీసుకుని వెళుతున్న జయదేవ్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, టీడీపీ నాయకులు దాసరి రాజా మాస్టర్, మద్దిరాల మ్యాని, అన్నాబత్తుని జయలక్ష్మి, రావిపాటి సాయికృష్ణ, హరీష్, మార్కండేయ, జ్యోతుల మురళి, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, సుఖవాసి శ్రీనివాసరావు, చిట్టిబాబు, కొమ్మినేని కోటేశ్వరావు, మానం శ్రీనివాస్, గోళ్ళ ప్రభాకర్, మైనార్టీ నజీర్, వట్టిచెరుకూరు మండల పార్టీ అధ్యక్షులు పూర్ణ చంద్రరావు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

రూ.50వేలు విరాళం : ఎంపీ గల్లా జయదేవ్ పుట్టిన రోజు సందర్భంగా అమరావతి రాజధాని పరిరక్షణ సమితికి శ్రీ వేంకటేశ్వర వాకింగ్ ట్రాక్ అధ్యక్షుడు వేములపల్లి విఠల్ రూ.50వేలు విరాళం అందజేశారు.

రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో : ఎంపీ గల్లా జయదేవ్ జన్మదిన వేడుకల సందర్భంగా గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక బృందావన్ గార్డెన్స్‌లో గల ప్రభుత్వ అంధుల వికలాంగుల వసతి గృహంలో ఘనంగా కేక్ కట్ చేసిన అనంతరం అల్పాహార విందు అందజేశారు. ఈ సందర్భంగా సాయి కృష్ణ మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యునిగా గల్లా జయదేవ్ ఎల్లప్పుడూ గుంటూరు జిల్లా ప్రజా సమస్యలపై పార్లమెంట్లో గుంటూరు ప్రజల గళాన్ని వినిపిస్తూ నిజాయితీగల ప్రజాప్రతినిధిగా పేరుతెచ్చుకున్నారని, మరోవైపు రాష్ట్ర హక్కుల సాధనకి గతంలో పార్లమెంట్ సాక్షిగా చేసిన పోరాటం అనితర సాధ్యమన్నారు. అమరావతి రాజధాని పరిరక్షణ కై పోలీసుల వేధింపులు ప్రభుత్వ వేధింపులతో జైలుకి వెళ్లి గుంటూరు జిల్లా ప్రజానీకం మనసులు గెలుచుకున్నారని భవిష్యత్‌లో మరింత ప్రజాభిమాన్ని చూరగొని సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాల్ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి శేషు, జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగులమీరా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అంగన్‌వాడీ-డ్వాక్రా సాధికార సంస్థ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నవమి లాం అధ్యక్షతన ఎంపీ గల్లా జయదేవ్ జన్మదిన వేడుకలు స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ఎంపీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. 6వ డివిజన్ కార్పొరేటర్ పోతురాజు సమత, వెంకట్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేసి కేక్ కట్ చేసి గల్లా జయదేవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నవమి లాం మాట్లాడుతూ గల్లా జయదేవ్ ప్రజల మనిషి అని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషి చేస్తుంటారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై పార్లమెంట్‌లో గళమెత్తి ప్రజల మన్నలను పొందారని గుర్తు చేశారు. కార్యక్రమంలో టీడీపీ సాంస్కృతిక విభాగం నాయకులు పప్పుల దేవదాసు, టీడీపీ మహిళా నాయకురాలు విజయలక్ష్మి, శివజ్యోతి తదితరులు ఉన్నారు.

ఐజీ ప్రమోషన్ రాకుండా తొక్కిన చరిత్ర చంద్రబాబుది

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర చరిత్రలో వడ్డెర సామాజిక వర్గం నుంచి మొట్ట మొదటి సారిగా మండలిలో అవ కాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం తెలిపారు. ఈ మేరకు గుజ్జనగుండ్ల సెంటర్ సమీపంలో ఉన్న తన గృహంలో జరిగిన మీడియా సమావేశంలో ఏసురత్నం మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల సమస్యల కోసం మండలిలో తన గళాన్ని వినిపిస్తానన్నారు. ఐజీ ప్రమోషన్ రాకుండా తొక్కిన చరిత్ర నారా చంద్రబాబుది అని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయ కేతనం కోసం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటి స్తానన్నారు. రాజకీయాల్లో మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు, వర్ల రామ య్యలను రాజకీయంగా ఎదగకుండా చేసిన వ్యక్తి చంద్రబాబు అని దుయ్య బట్టారు. రాబోయే ఎన్నికలు ధనవంతులు, బలహీన వర్గాల మధ్య జరగనున్న రాజకీయ పోటీ అని ఏసురత్నం వివరించారు.

ఎస్టీ ల్యాండ్స్ రెగ్యులైజేషన్ చేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి 20, 21, 22, 23 వార్డులోని నివాసం ఉంటున్న ఎస్టీ ల్యాండ్స్‌ను రెగ్యులైజేషన్ చేయాలని టీడీపీ మంగళగిరి నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇట్టా భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఎన్నికల ముందు మేము రెగ్యులైజేషన్ చేస్తామని మాకు ఓటు వేయండని మాయ మాటలు చెప్పి గెలిచి మాట తప్పారని అన్నారు. ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే వెంటనే దృష్టి సారించి రెగ్యులరైజేషన్ చేయాలని కోరారు. టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షులు ఇట్టా పెంచలయ్య మాట్లాడుతూ సీతానగరం మహానాడు ప్రాంతాలలో నివాసం ఉంటున్న వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. తక్షణమే ఇళ్ల పట్టాలు లేని వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటర్నింగ్ వాల్ కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు అద్దంకి మురళి, మాజీ సర్పంచ్ ఉయ్యాల కోటేశ్వరరావు, పోటా భత్తుని శ్రీను, డోలా యేసు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి ఇద్దరు యువకులు మృతి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : మండల పరిధిలోని ప్రత్తిపాడు మంచినీటి చెరువులో పడి ఇద్దరు యువకులు ప్రమాదవశాత్తు మృతి చెందారు. శుక్రవారం ఉదయం చెరువు దగ్గరకు వెళ్ళిన స్నేహితులు సరదాగా నీళ్ళలో దిగారు. ఈత రాకపోవడం వలన నీటిలో మునుగుతుండగా స్థానికులు గమనించి కేకలు వేశారు. అప్పటికే వారు మునిగిపోయారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. గజ ఈతగాళ్ళ సహాయంతో మృతదేహాలను వెలికితీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు. మృతులలో ఒకరు చెల్లి ప్రసన్నకుమార్(27) పెళ్ళి అయింది. ఒక కుమారుడు ఉన్నాడు. రెండో వ్యక్తి ఎస్‌కే నాగుల్ మీరా(25). పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సీ హోదా తీర్మానం చారిత్రాత్మకం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: దళిత క్రైస్తవులను ఎస్సీ హోదా కల్పించాలని ఏపీ శాసనసభలో తీర్మానించడం హర్షణీయమని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయం చారిత్రాత్మకమని ఎస్సీ బీసీ కమిషన్ గుంటూరు అధ్యక్షులు రెవ.ఫా.డాక్టర్ మద్దు బాలస్వామి తెలిపారు. దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టి కేంద్రానికి పంపుతున్నట్లు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, జగన్మోహన్ రెడ్డికి దళిత క్రైస్తవ సమాజం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌సీఎమ్ చర్చి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బాలస్వామి మాట్లాడుతూ మతం ప్రాతిపదిక మీద కాకుండా వారి యొక్క ఆర్థిక స్థితిగతులపై ద్వారానే వారి యొక్క హెూదా మారుతుందని అన్నారు. ఆగష్టు 10, 1950 సంవత్సరంలో అప్పటి భారత రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ ఇచ్చిన రాజ్యాంగపు ఉత్తర్వులోని 3వ పేరాను తొలగించాలని దళిత క్రైస్తవ సంఘాలు 70 సంవత్సరాలుగా డిమాండు చేస్తున్నాయి. దళిత క్రైస్తవులకు కేంద్ర ప్రభుత్వం విద్య, ఉద్యోగ అవకాశాలను రాజకీయ అధికార పదవులు, న్యాయపరమైన, ఆర్థికపరమైన రక్షణలు కల్పించుటలోను దళిత క్రైస్తవులకు అన్యాయం జరుగుచున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ దళిత క్రిస్టియన్ చైర్మన్ కర్రా హనోక్ బెంజిమన్, దళిత క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

రైతుల సమక్షంలో సర్వే పనులు నిర్వహించాలి: జేసీ

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం రీసర్వే ప్రాజెక్టు అమలు జరుగుతున్న తీరు తనిఖీ నిమిత్తం గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి పత్తిపాడు మండలం కొండే పాడు గ్రామాన్ని సందర్శించారు. రీసర్వేలో భాగంగా సర్వే చేస్తున్న గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాలిడేషన్ ప్రక్రియను పరిశీలించారు. సదరు రైతుల సమక్షంలో సర్వే పనులు నిర్వ హించాలని, రికార్డులు తయారీలో వీఆర్వోలు ముందుగానే సమాచారం సేకరించి రికార్డు లలో మార్పులకు వెంటనే తగుచర్యలు తీసుకో వాలని సూచించారు. రీసర్వేకు పూర్తిగా సహకరించాలని రైతులను కోరారు. అనంతరం ఆకస్మిక తనిఖీలో భాగంగా ప్రత్తిపాడు మండలంలోని పౌర సరఫరా సంస్థకు చెందిన మండల స్థాయి గోదామును జేసీ తనిఖీ చేసి సరుకుల వివరాలను, నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. సరకు రవాణాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో చౌక ధర దుకాణాల ద్వారా ప్రజలకు సరకులను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పౌర సరఫరా సంస్థ ద్వారా నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్‌ను కూడా తనిఖీ చేశారు. ఈ పర్యటనలో ఏడీ సర్వే, మండల ఇన్‌చార్జ్ తహశీల్దార్, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరంలో విస్తరణ పనులు చేపట్టిన రోడ్లలో నగరపాలక సంస్థ నుండి ఎటువంటి పెండింగ్ పనులు ఉన్న 2 రోజుల్లో పూర్తి చేయాలని, టీడీఆర్ బాండ్లు ఇవ్వడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెద్ద పలకలూరు, నందివెలుగు, కుగ్లర్ హాస్పిటల్, ఏటి అగ్రహారం రోడ్లు దాదాపు పూర్తి అయిందున పెండింగ్ పనులు ఏమైనా ఉంటే 2 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్నేరు కుంట, గడ్డిపాడు చెరువు చుట్టు పక్కల ఆక్రమణలను తొలగింపు నోటీసులు జారీ చేయాలన్నారు. సమావేశంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటి ప్లానర్లు మూర్తి, కోటయ్య, ఏ.సి.పి.లు కాలేష, బాబురావు, అజయ్ కుమార్, అశోక్ కుమార్, టి.పి.ఎస్.లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర కిసాన్ కేతు మజ్దూర్ సెల్ వైస్ ఛైర్మన్‌గా అంకమ్మ చౌదరి

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర కిసాన్ కేతు మజ్దూర్ సెల్ వైస్ ఛైర్మన్‌గా లావు అంకమ్మ చౌదరి నియమితులయ్యారు. ఈ మేరకు గుంటూరు రాజీవ్‌గాంధీ భవన్‌లో శుక్రవారం పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి, డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావులు అంకమ్మ చౌదరికి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మస్తాన్‌వలి మాట్లాడుతూ రైతుల పక్షాన నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. దేశవ్యాప్తంగా రూ.72 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసింది తమ పార్టీయేనని అన్నారు. నేడు కూడా రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ తదితర రాష్ట్రాలలో రైతులకు మేలు చేసే పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలుచేస్తున్నాయని ఆయన చెప్పారు. లింగంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ దేశంలో 60 శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారని, అటువంటి వ్యవసాయ రంగాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర కిసాన్ కేతు మజ్దూర్ సెల్ వైస్ ఛైర్మన్‌గా నియమితులైన లావు అంకమ్మ చౌదరి మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలికి, డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్, అడ్వకేట్ మంగళపూరి శ్రీనివాస్‌రావు, కరీమ్, మల్లేల మోషే, వాల్మీకి శ్రీనివాస్, బాబు, కృష్ణ, బ్రహ్మం, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

కెటిల్‌బెల్ పోటీల్లో ఏపీ క్రీడాకారుల ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ నెల 18, 19 తేదీల్లో పూణేలో జరిగిన 10వ జీఎస్‌ఐఎఫ్ నేషనల్ ఛాంపియన్‌షిప్, డబ్ల్యూకెఎస్‌ఎఫ్ ఇండియా ఇంటర్నేషనల్ ట్రోఫీలో జాతీయ స్థాయి కెటిల్‌బెల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు క్రీడాకారులు ప్రతిభ చూపారు. ఏపీ రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీ (సీఎఫ్‌టీపీ గుంటూరు సహకారంతో ఈకెఎఫ్‌ఏ కెటిల్‌బెల్ గేమ్స్) 2022, నవంబర్‌లో స్నాప్ ఫిట్‌నెస్ గుంటూరులో నిర్వహించారు. ఎండీ జావీద్ అహ్మద్ (ఆంధ్రా జట్టు కార్యదర్శి, కోచ్, పార్టిసిపెంట్), డాక్టర్ సి.నీలిమ, ఎండీ మొయిన్‌లు అథ్లెట్లు జాతీయ పోటీకి ఎంపికయ్యారు. ఈ పోటీల్లో ఏపీకి చెందిన ఈ ముగ్గురు అన్ని ఈవెంట్లలో పాల్గొని మొత్తం 9గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌లో జావీద్ అహ్మద్, డాక్టర్ సీహెచ్ నీలిమాలు కూడా జడ్జి ఫ్యానెల్‌లో ఎంపికయ్యారు. గుంటూరు లలితా సూపర్ స్పెషాలిటీ చీఫ్ కార్డియాలజిస్ట్, ఆంధ్రప్రదేశ్ కెటిల్‌బెల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పీవీ రాఘవ శర్మ జావీద్ అహ్మద్‌తో పాటు జాతీయ కోచ్‌ల సమన్వయంతో ఈ క్రీడపై అవగాహన పెంచే దిశలో కృషి చేస్తున్నారు.

బైక్‌ను ఢీకొన్న లారీ.. ఒకరి మృతి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: అశోక్ మినీ లైలాండ్ లారీ బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో ఒకరు అకడికక్కడే మృతి చెందగా మరొక యువకునికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రమైన ఫిరంగిపురంలో గుంటూరు-కర్నూల్ రహదారిపై ప్రేమ్ థియేటర్ వద్ద జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం మండలంలోని వేములూరిపాడు గ్రామానికి చెందిన కొండెపాటి దానీ కరెంట్ పని చేస్తుంటాడు. ఇదే గ్రామానికి చెందిన కొత్తపల్లి శేఖర్(20) సిమెంట్ కూలీ పనులు చేస్తుంటాడు. శేఖర్,దానీ ద్విచక్ర వాహనంపై వేములూరిపాడు వచ్చే క్రమంలో స్థానిక ప్రేమ్ థియేటర్ వద్దకు వచ్చే సరికి వెనుక నుంచి వేగంగా వస్తున్న సదరు లారీ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. బైక్‌పై ప్రయాణిస్తున్న వారిలో శేఖర్ అక్కడికక్కడే మృతి చెందగా, దానీకి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన దానీని 108ద్వారా నర్సరావుపేట వైద్యం కోసం పోలీసులు తరలించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అశోక్ లేలాండ్ మినీ లారీ వాహన డ్రైవర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

దండమూడిలో క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పొన్నూరు : మండల పరిధి దండమూడి గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాల, మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం ర్యాలీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వైద్య సిబ్బంది మాట్లాడుతూ దగ్గు లక్షణాలు కలిగి ఆకలి లేమి బద్దకం శరీరం ఎదుగుదల తగ్గటం తదితర లక్షణాలను వెంటనే గుర్తించి ప్రభుత్వ వైద్యశాలలో పరీక్షలు చేయించుకొని మందులు వాడి ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. ప్రతిఒక్కరూ బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని ర్యాలీలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పరిశోధనలకు విద్యే దిశానిర్దేశం

విశాలాంధ్ర-గుంటూరు : భౌతిక శాస్త్రంలో శాస్త్రవేత్తలు, నిపుణులు చేసే సూచనలు ఆ రంగంలో విద్య, పరిశోధన లకు దిశా నిర్దేశం చేసేందుకు దోహదం చేయాలని పాండిచ్చేరి యూనివర్సిటీ మాజీ వైస్‌చాన్స్‌లర్, హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ ఎన్‌ఏఎస్‌ఐ హానరరీ సైంటిస్ట్ ప్రొఫెసర్ అనిల్ కె.భట్నాగర్ అన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్ విభాగం, సైన్స్ అండ్ ఇంజినీరింగ్ రీసెర్చ్ బోర్డ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ ఫంక్షనల్ మెటీరియల్స్' అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి కాన్ఫరెన్స్ శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ అనిల్ కె.భట్నాగర్ మాట్లాడుతూ మానవ జీవనానికి ఫిజిక్స్ మూలమని, దానిపై విరివిగా పరిశోధనలు జరగాలని సూచించారు. విద్యార్థులు సంబంధిత సబ్జెక్టుల్లో వస్తున్న నూతన అంశాలు, ఆధునిక పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించగలుగుతారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న మొబైల్ ఫోన్ లాంటి పరికరాలు మల్టీ ఫంక్షనల్ కేపబులిటీ మెటీరియల్స్‌గా ఉపయోగపడుతాయన్నారు. ఏ వస్తువునైనా మల్టిపుల్ ఫంక్షనల్ మెటీరియల్‌గా రూపొందించడంపై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ వీవీఎస్ఎస్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో మల్టీ ఫంక్షనల్ మెటీరియల్స్‌కు ప్రాధాన్యత గణనీయంగా పెరిగిందని తెలిపారు. విద్యార్థులు కూడా వినూత్న ప్రయోగాలు చేసి మానవకోటికి ఉపకరించే అత్యాధునాతన పరికరాలు ఆవిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **ARIPIRALA SARASWATI** (Old Name) W/o. PAGADALA SATISHKUMAR, R/o. D.No.32-19-1609, 7/7 Srinagar, Guntur - 522002, Guntur District, Andhra Pradesh, have changed my name to **PAGADALA SARASWATI.** Hereafter my name is known as **PAGADALA SARASWATI.**

CHANGE OF NAME

I, **CHALLA LAVANYA** (Old Name) W/o. CHALLA RANGANATH BABU, R/o. Plot No.308, Sri Sarada Parameswara Enclave, Rajendra Nagar 3rd Line, Guntur, Guntur District - 522007, Andhra Pradesh, have changed my name to **NAYUNIGARI LAVANYA.** Hereafter my name is known as **NAYUNIGARI LAVANYA.**

CHANGE OF NAME

I, **CHALLA RANGANATHA BABU** (Old Name) S/o. CHALLA KONDAIAH, R/o. Plot No.308, Sri Sarada Parameswara Enclave, Rajendra Nagar 3rd Line, Guntur, Guntur District - 522007, Andhra Pradesh, have changed my name to **CHALLA RANGANATH BABU.** Hereafter my name is known as **CHALLA RANGANATH BABU.**

CHANGE OF NAME

I, **CHUKKA KIRAN BABU** (Old Name) S/o. CHUKKA THAMAS, R/o. Flat No.410, Rain Tree Park, Namburu Village, Pedakakani Mandal, Guntur District - 522508, Andhra Pradesh, have changed my name to **CHUKKA KIRAN CHOWDARY.** Hereafter my name is known as **CHUKKA KIRAN CHOWDARY.**

pnb Housing Finance Limited Ghar Ki Baat

కార్పొరేట్ ఆఫీస్ : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ - 110001

వట్టేల మహేందర్: బ్రాంచ్ చిరునామా: పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి.వి.రాజభవన్, 4వ అంతస్తు, 8-2-269/4/సి&డి, సాగర్ సొసైటీ దగ్గర, రోడ్ నెం.2, బంజారాహిల్స్ హైదరాబాద్-500034

చింతారాధాకృష్ణ: బ్రాంచ్ చిరునామా: పిఎన్‌బిహౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, జవి ప్రైమ్ 31-4-363, 1వఅంతస్తు, అరండల్‌పేట్, 4వలేన్, గుంటూరు-522002

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క చాప్టర్ -3 యొక్క సెక్షన్ 13(2), ఈరోజు వరకు సవరించినట్లు నిబంధన 3(1)తో చదివే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు,2002 కింద నోటీసు

బాయిదాలు/వడ్డీ చెల్లింపు విఫలమైనందున రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా/నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం మీ యొక్క రుణ ఖాతా నిరర్ధక ఆస్తి (ఎన్‌పీఏ)గా వర్గీకరించబడిందని ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులకు మేము, పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై 'పీఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్' గా చదువబడి).. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం"గా చదువబడి) యొక్క చాప్టర్ -3 యొక్క సెక్షన్ 13(2) కింద మా అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. అసలు, వడ్డీ యొక్క వాయిదాలు మొదలైన వాటి చెల్లింపులో మీ యొక్క వైఫల్యాలు ఇందులోని అంశాలు. ఇంకా, ఇతర కారణాలతో మీరు డిమాండ్ నోటీసు అందుకోవడం నుంచి తప్పించుకుంటున్నారని మేము విశ్వసిస్తున్నాము, అందుకే మేము పేర్కొన్న చట్టం యొక్క సెక్షన్ 13(2) కింద అవసరమైన ఈ డిమాండ్ నోటీసు ప్రచురణ చేస్తున్నాము. ఈ డిమాండ్ ప్రచురణ తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో, ఈ కింద పేర్కొన్న బకాయి మొత్తాన్ని తాజాపర్చిన వడ్డీ, ఛార్జీలతో సహా పీఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్ చెల్లించవలసిందిగా మీకు పిలుపునివ్వడమైనది. విఫలమైనట్లయితే పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4)లోని అన్ని లేదా ఏదైనా నిబంధనల ప్రకారం అవసరమైన చర్య/చర్యలను పీఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్ తీసుకుంటుంది. లేదా రుణగ్రహీతలు మరియు హామీదారుల హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడం సహా హామీగా పెట్టిన ఆస్తులన్నీ లేదా ఏదైనా ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ ఆస్తులపై చట్టంలోని సెక్షన్ 13(4) యొక్క నిబంధనల్లోని అన్నీ లేదా అవసరమైన చర్య/చర్యలను తీసుకుంటుంది. బహిరంగ వేలం, ప్రజల నుంచి కొటేషన్లు, టెండర్లు ఆహ్వానించుట లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా హామీగా పెట్టిన ఆస్తుల వేలం కొరకు ఈ నోటీసు ప్రచురణ తేదీ వరకు పీఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్ ద్వారా వెచ్చించిన అన్ని వ్యయాలు మరియు ఖర్చులతో కలిపి మొత్తం బకాయిని చెల్లించేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13, ఉప సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా ఆహ్వానించడమైనది. ఇంకా, పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తులను అమ్మకం, లీజు లేదా మరేదైనా ఇతర మార్గంలో బదిలీ చేయకుండా చట్టంలోని 13(13) కింద మిమ్మల్ని నిషేధించడమైనది.

లోన్ ఎకౌంట్ సంఖ్య(లు)	ఋణగ్రహీత & సహ-ఋణగ్రహీతపేరు/చిరునామా	హామీదారు పేరు/ చిరునామా	తాకట్టు పెట్టబడిన ఆస్తి(లు)	డిమాండ్ నోటీసు తేదీ	డిమాండ్ నోటీసు తేదీ నాటికి మొత్తం బకాయి
NHL/ VJWD/ 0516/ 284868	చింతా రాధా కృష్ణ తండ్రి చంద్రశేఖరరావు చింతా, 2. శ్రీమతి చింతా కల్యాణి, భర్త చింతా రాధాకృష్ణ, 3. శ్రీ చింతా కిరణ్ కుమార్ తండ్రి చంద్రశేఖరరావు చింతా 4. శ్రీ చింతా చంద్రశేఖర్ రావు తండ్రి సుబ్బారావు చింతా, డి.నెం 8-7-93-1, సెహ్రాహ నగర్ 4వ లైన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. శ్రీ నాగ ప్రసాద్ చింతా తండ్రి చంద్రశేఖర రావు చింతా, డి.నం 8-8-47/2 3వ లైన్, సెహ్రాహ నగర్, కొత్తపేట, ఆంధ్రప్రదేశ్-522001, గుంటూరు, ఇండియా.	ఎన్‌ఏ	గుంటూరు జిల్లా, గుంటూరు తాలూకా, పెదకాకాని మున్సిపల్ గ్రామం, గుంటూరు మున్సిపాలిటీ, అగ్రవర్తపాడు గ్రామ సర్వే నం.179 నందు గల 972.16చదరపు గజాల విస్తీర్ణపు కొలత భూమి. హద్దులు: ఉత్తరం: 60'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.63 & 62; తూర్పు: 50'-0" వెడల్పు రోడ్డు; పడమర: ప్లాట్ నం.60	14-03-2023	రూ. 4667619/-

ప్రదేశము : గుంటూరు, తేది: 25/03/2023 సం/-(అధీకృత అధికారి), పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

రక్తహీనత లేకుండా చూసుకోవాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: గర్భిణీలు, బాలికల్లో రక్తహీనత లేకుండా చూడాలని ఎంపీడీవో పేరుమీన శీతారామయ్య అన్నారు. గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి అదికారులు మండలంలోని మతుకుమల్లి గ్రామాన్ని శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెత్త సంపద కేంద్రాన్ని, సచివాలయాలను సందర్శించారు. కాఫీ విత్ క్లాత్ మిత్రలో భాగంగా రాయబారంతో కలిసి కాఫీ తాగారు. గ్రామ సందర్శన సమయంలో జిల్లా తెలుగుయువత ప్రదాన కార్యదర్శి చింతా గంగయ్య ఎండాకాలం సమీపిస్తున్నందున గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీడీవో పేరుమీన శీతారామయ్యను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలగాల బసవయ్య, తహశీల్దార్ షేక్ జాన్ సైదులు, పంచాయతీ కార్యదర్శి ముంద్రు మనోహర్, ఎపిఓ రాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

విశాలాంధ్ర-కారెంపూడి : పట్టణానికి చెందిన బొమ్మిన బ్రహ్మానందరావు(62) అనే రైతు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకున్నది. పశువుల కొట్టంలో ఉన్న ఇనపగొర్రుని తీసుకెళ్లేందుకు వచ్చిన రైతు ఆ ఇంటికి దాదాపు 8 అడుగులు ఎత్తున 11 కేవీ లైన్ విద్యుత్ వైర్లు ఉండడంతో ఇనుపగోర్రు దానికి తగలడంతో షాక్‌కి గురై ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఇతనికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. 11 కేవీ విద్యుత్తు లైన్ ఇంటి మీద తక్కువ ఎత్తులో ఉండటం వల్లనే కేవలం విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని బాధిత కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆ రైతు కుటుంబాలలో విషాదఛాయలు అలముకున్నాయి. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయామంటూ భార్య, పిల్లలు రోధిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పిడుగుపాటుకు గురై ఒకరు మృతి

విశాలాంధ్ర-బొల్లాపల్లి: పిడుగుపాటుకు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలంలోని సరికొండ పాలెం తండాలో శుక్రవారం సాయంత్రం జరిగింది. బతుకుతెరువు నిమిత్తం కర్నూలు జిల్లా సాతులూరు గ్రామానికి చెందిన దేవేందర్ అనే వ్యక్తి కూలి పనుల నిమిత్తమై బొల్లాపల్లి మండలంలోని సరికొండ పాలెం తండాకు కుటుంబ సమేతంగా వచ్చి మిరపకాయల కోతకు వెళుతున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం పెద్ద శబ్దంతో సంభవించిన ఉరుములు మెరుపులతో పిడుగుపాటుకు గురై దేవేందర్ మృత్యువాతకు గురయ్యాడు. భార్యతో పాటు ఇరువురు కుమారులు ఉన్నారు. ప్రస్తుతం 8వ నెల గర్భిణీగా ఉంది. ఈ దుర్ఘటనతో కుటుంబ సభ్యులు భోరున విలపిస్తూ చేస్తున్న ఆక్రందనలు సరికొండ పాలెం తండావాసుల హృదయాలను కదిలిస్తున్నాయి. పాలకుల అసమర్ధత కారణంగా స్థానికంగా చేసుకునేందుకు పనులు లేక ఊరు గాని ఊరు వచ్చి మృత్యువాత గురవటం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-వినుకొండ: ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా వినుకొండ పట్టణం ఒకటవ వార్డు నందు గర్ల్స్ హైస్కూల్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సంయుక్తంగా పట్టణ పురవీధుల నందు క్షయ వ్యాధి దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యశాల ఆవరణలో హైస్కూల్ విద్యార్థినిలతో మానవహారం ఏర్పాటు చేశారు. క్షయవ్యాధిపై ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్య అతిథులుగా సూపరింటెంట్ డాక్టర్ ఎన్.బుచ్చిబాబు పాల్గొని మాట్లాడుతూ టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, రెండు వారాలకు మించి దగ్గు కఫంతో రక్తం పడుట జ్వరంగా ఉంటే పరీక్షలు చేయించుకుని మందులు వాడాలని సూచించాడు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజాక్ డాక్టర్ నరేష్, టీబీ యూనిట్ సూపర్వైజర్ సిబ్బంది ఎస్‌కే. సుభాని, నక్క రాజేశ్వర రావు, బి.భాస్కర్ రెడ్డి, ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పల్లె నిద్ర-బడి నిద్ర

విశాలాంధ్ర-నరసరావుపేట: జిల్లాలో కలెక్టర్ శివ శంకర్ లోతేటి వినూత్నంగా పల్లె నిద్ర/బడి నిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆయన ఆదేశాల మేరకు గురువారం రాత్రి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పలు మండల కేంద్రాల్లోని ప్రభుత్వ వసతి గృహాలు, జిల్లా పరిషత్తు ఉన్నత పాటశాలల్లో బస చేశారు. బడి నిద్ర కార్యక్రమంలో సందర్శించిన పాటశాలల్లో నాడు-నేడు పథకం ద్వారా జరుగుతున్న పనులు పెండింగ్ అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం ఉదయాన్నే జిల్లా కలెక్టర్ చేపట్టిన గ్రామోదయం కార్యక్రమం ద్వారా చేపట్టిన మండల అధికారుల కమిటీ ట్రాన్సెక్ట్ వాక్ పేరుతో పలు ప్రాంతాల్లో పర్యటించారు. అధికారుల పర్యటనలో అక్కడ ఉన్న పరిస్థితులు, గుర్తించిన సమస్యలు, వాటికి చూపిన పరిష్కార మార్గాలు తదితర అంశాలపై శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గుర్తించిన సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ పదవికి ఏగమ్మ రాజీనామా

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని అడిగొప్పల గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ పదవికి నాలి ఏగమ్మ అనారోగ్యం రీత్యా రాజీనామా చేశారు. ఈ మేరకు ఆమె పంచాయతీ కార్యదర్శి.ఆర్ఎండీ హఫీజుద్దీన్‌తో కలిసి మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. శుక్రవారం రాజీనామ లేఖను ఏగమ్మ కార్యాలయంలో ఎంపీడీవో షేక్ గౌసియాబేగంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నలబోతు చిన్నబాయి, హుస్సేన్, చల్లా శ్రీనివాసరావు, ఉప్పు రామకృష్ణ, అంబారావు, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండలంలోని బలుసుపాడు గ్రామంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి తోటను శుక్రవారం మండల ఉద్యాన వన శాఖ అధికారిణి శ్రీనిత్య రైతులతో కలిసి పరిశీలించారు. ఉన్నతాధికారులకు జరిగిన నష్టాన్ని తెలియజేసి తగు నష్టపరిహారాన్ని రైతులకు అందజేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

నగరోదయం కార్యక్రమ నిర్వహణ

విశాలాంధ్ర-చిలకలూరిపేట : రక్తహీనత తలెత్తకుండా తగు జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని సూచించారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని రూత్ డైర్మెన్ కాలనీలో నగరోదయం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ రఫాని మాట్లాడుతూ ఎనీమియాతో బాధపడే గర్భిణీలు, ఐదు సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించటం ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు. వయసుకు తగ్గ బరువు, ఎత్తు లేక పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన వైద్య సహాయం, పౌష్టికాహార పంపిణీ నిర్వహిస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు మాట్లాడుతూ జికలెక్టర్ సూచనల మేరకు ఎస్డీ(సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్)లో భాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, వైద్యులు నిరంతర పర్యవేక్షణ చేసేలా సిబ్బందికి సూచనలు ఇచ్చారని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గర్భిణీలు, ఐదు సంవత్సరాల లోపు పిల్లలను ఇంటింటికి తిరిగి గుర్తించే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మసీదులకు వితరణ

విశాలాంధ్ర-చిలకలూరిపేట : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నియమ నిబంధనలతో కూడిన ఉపవాస దీక్షలు చేపట్టడంతో పాటు దానగుణం చాటుకోవాలని హుదా సొసైటీ అధ్యక్షుడు మౌలానా మొహమ్మద్ అబ్బాసన్ నద్వి తెలిపారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఇఫ్తార్ తదితర కార్యక్రమాల నిర్వహణకు హుదా సొసైటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని మసీదులకు రూ.20 వేలు నగదు, ఖర్జూర పండ్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడిచేందుకు ప్రయత్నించి దేవుడి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ ఇఫ్తార్, మౌలిక వసతుల కల్పనకు సుమారు రూ.5 లక్షలు నియోజకవర్గపరిధిలోని మసీదులకు అందజేయటం హుదా సొసైటీ చేస్తున్న దార్మిక కార్యక్రమాల్లో ఒక భాగమని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మాజీ కౌన్సిలర్ సయ్యద్ బషీర్ మేస్త్రి తదితర పెద్దలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
E.P.50/2022 IN O.S. 191/2019.
బిట్వీన్ :
కూరాకుల శ్రీనివాసరావు - D.H.R.
వర్సెస్
గొబ్బూరి రామాంజనేయులు - J.D.R.
ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి ది. 11-4-2023 న ఉదయం 10:30 గంటలకు శ్రీ కోర్టు వారు బహిరంగ వేలం వేయిదురు. ఆసక్తి కలిగిన పాటదారులు శ్రీ కోర్టు వారి షరతులకు లోబడి పాల్గొన వలయును.
షెడ్యూలు : ఐటమ్ నెం.1 : గుంటూరు జిల్లా, నరసరావుపేట జిల్లా రిజిస్ట్రార్, మాచర్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, మాచర్ల మండలం, అమ్మని జమ్మలమడక గ్రామం, సర్వే నెం. 145 లో ఉన్న ఎ.0.02 సెంట్ల లో ఎ.0.0 1/2 సెంటు లో నిర్మించిన ఆర్.సి.సి స్లాబు ఇల్లు, డోర్ నెంబర్, 3-264(అసెస్మెంట్ నెం.42) కలిగిన ఇంటికి హద్దులు : తూర్పు : గొబ్బూరి వీరాంజనేయులు ఇల్లు దక్షిణం : పంచాయతీ రోడ్డు పడమర : పులిబండ్ల వెంకటేశ్వర్లు ఇల్లు
ఉత్తరం : గొబ్బూరి శ్రీనివాసరావు ఇల్లు
D.H.R విలువ రు.3,00,000/- లు.
అమీనా విలువ రు.10,00,000/- లు.
ఐటమ్ నెం.2 : గుంటూరు జిల్లా నరసరావు పేట జిల్లా రిజిస్ట్రేషన్, మాచర్ల సబ్ రిజిస్టార్ ఆఫీస్, రెంటచింతల మండలం, తుమ్మురు కోట గ్రామం, సర్వే నెం.22-3 లో గల ఎ.0-50 సెంట్ల భూమికి హద్దులు : తూర్పు : గంగనబోయిన కాశయ్య
దక్షిణం : వడితే లక్ష్మా నాయక్ పడమర : గొబ్బూరి వీరాంజనేయులు ఉత్తరం : గొబ్బూరి అచ్చయ్య
D.H.R విలువ .... రు.50,000/-లు.
అమీనా విలువ .... రు.8,00,000/-లు.
ఐటమ్ నెం.3 : గుంటూరు జిల్లా, నరసరావు పేట డిస్ట్రిక్ రిజిస్టార్, మాచర్ల సబ్ రిజిస్టార్ ఆఫీస్, మాచర్ల మండలం, అమ్మని జమ్మల మడక గ్రామం, సర్వేనెం.153-1-A-2-A లో గల ఎ.0-50 సెంట్ల భూమికి హద్దులు : తూర్పు : కూరాకుల లచ్చయ్య
దక్షిణం : గొబ్బూరి వీరాంజనేయులు పడమర : గుండెబోయిన వీరయ్య ఉత్తరం : రోడ్డు
D.H.R విలువ .... రు.50,000/-లు,
అమీనా విలువ ...... రు.6,00,000/-
ఐటమ్ నెం.4 : గుంటూరు జిల్లా, నరసరావుపేట డిస్ట్రిక్ రిజిస్టార్, మాచర్ల సబ్ రిజిస్టార్ ఆఫీసు, మాచర్ల మండలం, అమ్మని జమ్మలమడక గ్రామం, సర్వే నెం. 168-5 లోని ఎ.0-05 సెంట్ల స్థలానికి హద్దులు :
తూర్పు : శివంగుల పెద్ద ముత్తయ్య దక్షిణం : దుర్గెంపూడి రామిరెడ్డి పడమర : గొబ్బూరి కనకయ్య
ఉత్తరం : రోడ్డు
D.H.R విలువ........ రు.10,000/-
అమీనా విలువ .... రు.1,50,000/-
వేలం తేదీ. 11-4-2023.
ఫరదర్ హియరింగ్ : 18-4-2023.
గట్ల సత్యనారాయణ రెడ్డి
D.H.R తరపు న్యాయవాది
మాచర్ల - 522426.

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
E.P.49/2022 IN O.S. 190/2019.
బిట్వీన్ :
మక్కెన ఫకీరయ్య - D.H.R.
వర్సెస్
గొబ్బూరి రామాంజనేయులు - J.D.R.
ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి ది. 11-4-2023 న ఉదయం 10:30 గంటలకు శ్రీ కోర్టు వారు బహిరంగ వేలం వేయిదురు. ఆసక్తి కలిగిన పాటదారులు శ్రీ కోర్టు వారి షరతులకు లోబడి పాల్గొన వలయును.
షెడ్యూలు : ఐటమ్ నెం.1 : గుంటూరు జిల్లా, నరసరావుపేట జిల్లా రిజిస్ట్రార్, మాచర్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, మాచర్ల మండలం, అమ్మని జమ్మలమడక గ్రామం, సర్వే నెం. 145 లో ఉన్న ఎ.0.02 సెంట్ల లో ఎ.0.0 1/2 సెంటు లో నిర్మించిన ఆర్.సి.సి స్లాబు ఇల్లు, డోర్ నెంబర్, 3-264(అసెస్మెంట్ నెం.42) కలిగిన ఇంటికి హద్దులు : తూర్పు : గొబ్బూరి వీరాంజనేయులు ఇల్లు దక్షిణం : పంచాయతీ రోడ్డు పడమర : పులిబండ్ల వెంకటేశ్వర్లు ఇల్లు
ఉత్తరం : గొబ్బూరి శ్రీనివాసరావు ఇల్లు
D.H.R విలువ రు.3,00,000/- లు.
అమీనా విలువ రు.10,00,000/- లు.
ఐటమ్ నెం.2 : గుంటూరు జిల్లా నరసరావు పేట జిల్లా రిజిస్ట్రేషన్, మాచర్ల సబ్ రిజిస్టార్ ఆఫీస్, రెంటచింతల మండలం, తుమ్మురు కోట గ్రామం, సర్వే నెం.22-3 లో గల ఎ.0-50 సెంట్ల భూమికి హద్దులు : తూర్పు : గంగనబోయిన కాశయ్య
దక్షిణం : వడితే లక్ష్మా నాయక్ పడమర : గొబ్బూరి వీరాంజనేయులు ఉత్తరం : గొబ్బూరి అచ్చయ్య
D.H.R విలువ .... రు.50,000/-లు.
అమీనా విలువ .... రు.8,00,000/-లు.
ఐటమ్ నెం.3 : గుంటూరు జిల్లా, నరసరావు పేట డిస్ట్రిక్ రిజిస్టార్, మాచర్ల సబ్ రిజిస్టార్ ఆఫీస్, మాచర్ల మండలం, అమ్మని జమ్మల మడక గ్రామం, సర్వేనెం.153-1-A-2-A లో గల ఎ.0-50 సెంట్ల భూమికి హద్దులు : తూర్పు : కూరాకుల లచ్చయ్య
దక్షిణం : గొబ్బూరి వీరాంజనేయులు పడమర : గుండెబోయిన వీరయ్య ఉత్తరం : రోడ్డు
D.H.R విలువ .... రు.50,000/-లు,
అమీనా విలువ ...... రు.6,00,000/-
ఐటమ్ నెం.4 : గుంటూరు జిల్లా, నరసరావుపేట డిస్ట్రిక్ రిజిస్టార్, మాచర్ల సబ్ రిజిస్టార్ ఆఫీసు, మాచర్ల మండలం, అమ్మని జమ్మలమడక గ్రామం, సర్వే నెం. 168-5 లోని ఎ.0-05 సెంట్ల స్థలానికి హద్దులు :
తూర్పు : శివంగుల పెద్ద ముత్తయ్య దక్షిణం : దుర్గెంపూడి రామిరెడ్డి పడమర : గొబ్బూరి కనకయ్య
ఉత్తరం : రోడ్డు
D.H.R విలువ........ రు.10,000/-
అమీనా విలువ .... రు.1,50,000/-
వేలం తేదీ. 11-4-2023.
ఫరదర్ హియరింగ్ : 18-4-2023.
గట్ల సత్యనారాయణ రెడ్డి
D.H.R తరపు న్యాయవాది
మాచర్ల - 522426.

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
E.P.21/2022 IN O.S. 189/2019.
బిట్వీన్ :
గొట్టం పార్వతమ్మ - D.H.R.
వర్సెస్
గొబ్బూరి రామాంజనేయులు - J.D.R.
ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి ది. 11-4-2023 న ఉదయం 10:30 గంటలకు శ్రీ కోర్టు వారు బహిరంగ వేలం వేయిదురు. ఆసక్తి కలిగిన పాటదారులు శ్రీ కోర్టు వారి షరతులకు లోబడి పాల్గొన వలయును.
షెడ్యూలు : ఐటమ్ నెం.1 : గుంటూరు జిల్లా, నరసరావుపేట జిల్లా రిజిస్ట్రార్, మాచర్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, మాచర్ల మండలం, అమ్మని జమ్మలమడక గ్రామం, సర్వే నెం. 145 లో ఉన్న ఎ.0.02 సెంట్ల లో ఎ.0.0 1/2 సెంటు లో నిర్మించిన ఆర్.సి.సి స్లాబు ఇల్లు, డోర్ నెంబర్, 3-264(అసెస్మెంట్ నెం.42) కలిగిన ఇంటికి హద్దులు : తూర్పు : గొబ్బూరి వీరాంజనేయులు ఇల్లు దక్షిణం : పంచాయతీ రోడ్డు పడమర : పులిబండ్ల వెంకటేశ్వర్లు ఇల్లు
ఉత్తరం : గొబ్బూరి శ్రీనివాసరావు ఇల్లు
D.H.R విలువ రు.3,00,000/- లు.
అమీనా విలువ రు.10,00,000/- లు.
ఐటమ్ నెం.2 : గుంటూరు జిల్లా నరసరావు పేట జిల్లా రిజిస్ట్రేషన్, మాచర్ల సబ్ రిజిస్టార్ ఆఫీస్, రెంటచింతల మండలం, తుమ్మురు కోట గ్రామం, సర్వే నెం.22-3 లో గల ఎ.0-50 సెంట్ల భూమికి హద్దులు : తూర్పు : గంగనబోయిన కాశయ్య
దక్షిణం : వడితే లక్ష్మా నాయక్ పడమర : గొబ్బూరి వీరాంజనేయులు ఉత్తరం : గొబ్బూరి అచ్చయ్య
D.H.R విలువ .... రు.50,000/-లు.
అమీనా విలువ .... రు.8,00,000/-లు.
ఐటమ్ నెం.3 : గుంటూరు జిల్లా, నరసరావు పేట డిస్ట్రిక్ రిజిస్టార్, మాచర్ల సబ్ రిజిస్టార్ ఆఫీస్, మాచర్ల మండలం, అమ్మని జమ్మల మడక గ్రామం, సర్వేనెం.153-1-A-2-A లో గల ఎ.0-50 సెంట్ల భూమికి హద్దులు : తూర్పు : కూరాకుల లచ్చయ్య
దక్షిణం : గొబ్బూరి వీరాంజనేయులు పడమర : గుండెబోయిన వీరయ్య ఉత్తరం : రోడ్డు
D.H.R విలువ .... రు.50,000/-లు,
అమీనా విలువ ...... రు.6,00,000/-
ఐటమ్ నెం.4 : గుంటూరు జిల్లా, నరసరావుపేట డిస్ట్రిక్ రిజిస్టార్, మాచర్ల సబ్ రిజిస్టార్ ఆఫీసు, మాచర్ల మండలం, అమ్మని జమ్మలమడక గ్రామం, సర్వే నెం. 168-5 లోని ఎ.0-05 సెంట్ల స్థలానికి హద్దులు :
తూర్పు : శివంగుల పెద్ద ముత్తయ్య దక్షిణం : దుర్గెంపూడి రామిరెడ్డి పడమర : గొబ్బూరి కనకయ్య
ఉత్తరం : రోడ్డు
D.H.R విలువ........ రు.10,000/-
అమీనా విలువ .... రు.1,50,000/-
వేలం తేదీ. 11-4-2023.
ఫరదర్ హియరింగ్ : 18-4-2023.
గట్ల సత్యనారాయణ రెడ్డి
D.H.R తరపు న్యాయవాది
మాచర్ల - 522426.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల: అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము అన్నారు. మండలంలో విప్పర్ల, వి.రెడ్డిపాలెం, మర్రిచెట్టుపాలెం, బెహరావారిపాలెం, మాచవరం గ్రామాలలో శుక్రవారం రైతు సంఘం నాయకులు, సీపీఐ నాయకులు పర్యటించారు. ఆయా గ్రామాల్లో కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న, మిర్చిపంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉలవలపూడి రాము మాట్లాడుతూ ఆరు గాలం శ్రమించి రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న, మిర్చి పంటలు చేతి కొచ్చే దశలో కురిసిన వర్షాల వలన ఆ పంటలు పూర్తి దెబ్బతిన్నాయని అన్నారు. దీని వలన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులతో పాటు కౌలు రైతులు కూడా దెబ్బ తిన్నారని అన్నారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు రైతులకు ఎకరానికి రు. 25వేల రూపాయలు, కౌలు రైతులకు 40 వేలు రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి, మండల నాయకులు చిట్యాల శ్రీనివాసరెడ్డి, అచ్యుత్ రెడ్డి, రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరుకావాలి

విశాలాంధ్ర-దుర్గి : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏప్రిల్ 4న ఉదయం 10.30 గంటలకు మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో షేక్ గౌసియాబేగం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీత అధ్యక్షతన తాగునీరు, నాడు-నేడు, బడిబయట పిల్లలు, గ్రామీణ హౌసింగ్, ఎస్‌డీజీ గోల్స్, ఉపాధి హామీ పథకం, అన్ని ప్రభుత్వ శాఖల పనితీరు, ఇతర అంశాల ఎజెండాపై సమావేశం జరుగుతుందని, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తగు సమాచారంతో తప్పక హాజరుకావాలని కోరారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : రాహుల్ గాంధీపై అక్రమంగా అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు అంబేడ్కర్ విగ్రహం దగ్గర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి ఆధ్వర్యంలో నోటికి నల్లరిబ్బన్‌లను కట్టుకొని నిరసన వ్యక్తం వ్యక్తం చేశారు. అనంతరం గోపి పాల్గొని మాట్లాడుతూ ఈనాటి కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేకంగా విధానాలు అవలంబిస్తూ కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తూ కక్ష సాధింపుపై రాహుల్ గాంధీని ఎంపీగా సస్పెండ్ చేయటం దుర్మార్గ చర్యని రాబోయే రోజుల్లో బీజేపీకి ప్రజలే బుద్ధి చెబుతారని మళ్లీ ఈ దేశం బాగుండాలంటే కాంగ్రెస్ రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్‌కే జానీ, పసుపులేటి తిరుపతయ్య, అనీల్, ఎస్‌కే సుభాని తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : పల్నాడు జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్‌గా ఎన్నికైన పెదకూరపాడు మండలం లగడపాడు గ్రామానికి చెందిన షేక్ ఖాసిం షరీఫ్ శుక్రవారం శాసనసభ్యులు నంబూరు శంకరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు షేక్ ఖాసిం షరీఫ్‌ను దృశ్యాలువాతో సత్కరించారు. షరీఫ్ మాట్లాడుతూ జిల్లాలో వైసీపీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని పేద ప్రజలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మైనే నరేంద్ర, మండల వైసీపీ కన్వీనర్ మస్తాన్ షరీఫ్, నియోజకవర్గ వైసీపీ నాయకులు బత్తుల రాజేంద్ర బాబు, ఎంపీటీసీ యాసిన్, భయంకర శుభాని, వైస్ ఎంపీపీ బాజీ తదితరులు పాల్గొన్నారు.

వరికపూడిశాల ప్రాజెక్ట్ పూర్తి చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వరికపూడిశాల ప్రాజెక్ట్‌కు దాదాపుగా 1273 కోట్లతో నిధులు మంజూరు చేసి లక్ష ఎకరాలకు నీరు అందించే విధంగా ప్రాజెక్టు పనులు చేపట్టారని, అయితే అటవీ శాఖ అధికారుల అనుమతి కొరకు ఫైలును కేంద్రప్రభుత్వానికి పంపామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో ప్రసంగిస్తూ కేంద్రప్రభుత్వం అనుమతి పొందిన తర్వాత ఈ ప్రాజెక్టును పూర్తి చేసుకుంటే వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలంతో పాటు అటు మాచర్ల, వెల్దుర్తి, దుర్గి మరియు పుల్లలచెరువు మండలాలకు కూడా నీటి సమస్యను తీర్చుకోవచ్చునని తెలిపారు. తీవ్ర నీటి ఎద్దడితో అల్లాడుతున్న బొల్లాపల్లి మండల వాసులకి మంచి నీటి అవసరాలను తీర్చేందుకు బొల్లాపల్లిలో అందుబాటులో ఉన్న చెరువును అభివృద్ధి చేసి పైపు లైన్ల ద్వారా గ్రామాలకి తాగు నీరు అందించి మా బొల్లాపల్లి మండల ప్రజల తాగు నీటి సమస్యను తీర్చవలసినదిగా కోరారు. ఈ చెరువు అభివృద్ధిచేయడం వలన బొల్లాపల్లి మండలంలో సగానికి పైగా గ్రామాలకి త్రాగు నీరు అందించగలమని తెలిపారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్మాణానికి ఆర్థిక అనుమతులు ఇచ్చి ఈ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసినట్లయితే నియోజకవర్గంలో నూజెండ్ల మండలంలోని అనేక గ్రామాలకి త్రాగునీరు, సుమారు 30 వేల ఎకరాలకి సాగునీరు అందించగలమని తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో బుడిగ జంగాలకు చెందినా వారికి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసినదిగా కోరారు. శాసనసభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత మంత్రులు సానుకూలంగా స్పందించారు.

ఎస్సీ కాలనీలో అధికారుల బృందం పర్యటన

విశాలాంధ్ర-దుర్గి : గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎంపీడీవో షేక్ గౌసియాబేగం, మండల అధికారుల బృందంతో కలిసి దుర్గిలోని ఎస్సీ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. రికార్డ్ ప్రకారం హాజరు శాతం తక్కువగా ఉందని, కేంద్రానికి రాని బాలింతలు, గర్భిణీలకు పోషక పదార్థాలు, వాక్సిన్, మెడిసిన్ వారి వద్దకు వెళ్ళాలని సంబంధిత ఆరోగ్య కార్యకర్తలకు, అంగన్వాడీలను ఆమె ఆదేశించారు. రాని వారిని కేంద్రానికి పిలుపించుకోవాలని సూచించారు. పోషకలోపం రాకుండా మెడిసిన్, పోషక పదార్థాలు అందించాలని చెప్పారు. పోషకపదార్థాలు ఇవ్వటం లేదని, నూరుశాతం బాలింతలు, గర్భిణులకు పోషకపదార్థాలు, మెడిసిన్ వారి వద్దకు వెళ్లాలని సూచించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. రక్త నమూనా తీయించుకుని కిట్ పనితీరును పరిశీలించారు. కాలనీలో ఉన్న మండల పరిషత్ పాఠశాలను సందర్శించారు. నాడు-నేడు పథకం క్రింద పాఠశాలలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి వెళ్ళి హరిత రాయబారులతో ముచ్చటించారు. నివేశన స్థలాలు రాని గ్రీన్ అంబాసిడర్స్ ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, జడ్పీటీసీ శెట్టిపల్లి యల్లమంద, సర్పంచ్ చాట్ల శాంతరమేష్, ఎంపీటీసీ కటకం గోపాల్, ఈఓపీఆర్డీ గుప్తా, పీఆర్ ఏఈ వెలుగొండారెడ్డి, ఎపీఓ వెంకటేశ్వర్లు, శివప్రసాద్, రాజ్, సాంబశివరావు, సెక్రటరీ వై.వెంకటేష్, సైదులు, వాసు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్‌కు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-రొంపిచర్ల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు షేక్ మొహిద్దీన్ సాహెబ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కల్లి శ్రీవిద్య, యిట్టె హేమంత్, ఎం.లక్ష్మీశ్రీకాంత్, ఎ.భార్గవసాయిలక్ష్మీ, ఆర్.భవ్యశ్రీ లు ఎంపికయ్యారని అన్నారు. ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు.

నగరోదయంలో పాల్గొన్న కమిషనర్

విశాలాంధ్ర-వినుకొండ: కలెక్టర్ లోతోటి శివశంకర్ ఆదేశాల మేరకు పట్టణంలో నగరోదయం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసులు ఈ సందర్భంగా 7, 8, 9 వార్డుల్లో పర్యటించి వార్డులలో ఉన్నటువంటి పారిశుధ్య సమస్యలు, ఓటర్, ఆధార్ కార్డుల సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మరియు వార్డులలోని అంగన్వాడి సెంటర్ ను సందర్శించి చిన్నపిల్లలకు అందిస్తున్నటువంటి పోషకాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. వారితో పాటుగా వార్డు కౌన్సిలర్లు, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, వార్డు వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

అప్పల బాధతో రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-యడ్లపాడు : అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకొన్న సంఘటన కొత్త సొలస గ్రామంలో చోటుచేసికొన్నది. గ్రామానికి చెందిన కిలారు సాంబశివరావు(40) శుక్రవారం ఉదయం తన ఇంటి వెనుక గల ఖాళీ స్థలంలో గల వేపచెట్టుకు ఉరివేసుకుని మృతి చెందాడు. 10 ఎకరాలలో మిర్చి, ప్రత్తి సాగుచేసి రూ.15 లక్షలు అప్పుల్లో మునిగిపోయినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తుల సమాచారం. కాగా మృతునికి భార్య, కుమారుడు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. తండ్రి వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా క్షయ నియంత్రణ అధికారి ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పల్నాడు బస్టాండ్ పాత ఏరియా హాస్పిటల్ నందు జిల్లా రెవెన్యూ అధికారి వినాయక రావు జెండా ఊబి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శోభారాణి, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్వో వినాయక రావు , జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ పద్మావతి, డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ శోభ రాణి మాట్లాడుతూ క్షయ వ్యాధి ప్రమాదకరమైన వ్యాధి అయినప్పటికీ పూర్తి చికిత్స ఉందని, మందులు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ప్రధానమంత్రి టీబీ ముక్త భారత అభియాన్ ప్రోగ్రామ్ కింద కలెక్టర్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలోని 1234 మంది డోనార్స్‌ని గుర్తించి 1781 మంది టీబీ పేషెంట్లను దత్తత తీసుకొని ప్రతి నెల వాళ్ళందరికీ నిక్షయ మిత్ర ప్రోగ్రామ్ ద్వారా 1200 మందికి ఫుడ్, బిస్కెట్స్ పంపిణీ చేసారు.

దెబ్బతిన్న పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర - నకరికల్లు : మండలంలో అధిక వర్షాలకు, వడగండ్ల వానకు దెబ్బతిన్న పంట పొలాలను శుక్రవారం అధికారులు పరిశీలించారు. మండలంలోని చల్లగుండ్ల, కుంకలగుంట గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి కె.దేవదాసు, ఉద్యానశాఖ అధికారి డి.నవీన్‌లు పంటలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు. పంట నష్టం నివేదికను ఉన్నతాధికారులకు పంపి నష్టపరిహారం అందేలా చూస్తామని రైతులకు తెలియజేశారు.

ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ప్రతి గ్రామంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ ద్వారా మెడికల్ క్యాంప్‌లు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని సంస్థ చైర్మన్ షేక్ జాన్ సైదా అన్నారు. నాదెండ్ల మండలం సంకురాత్రిపాడు గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమంలో జాన్ సైదా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జ్ఞానేశ్వర ఫౌండేషన్ ద్వారా జాన్ సైదా చేస్తున్న సేవలు చాలా గొప్పవని మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నాయకులు నాయుడు వాసు, షేక్ అబ్దుల్ రవూఫ్ అన్నారు. అనంతరం సుమారు 250 మందికి కళ్ళజోళ్ళను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గొంటు శ్రీనివాసరెడ్డి, బీవీ రెడ్డి, బిళ్ళా శివయ్య, సంకురాత్రిపాడు చిట్టిబాబు, మానుకొండ శేషిరెడ్డి, నకరికంటి శ్రీకాంత్, మోసెస్, కరీమ్, జిలాని, లాలూ, ఇమ్రాన్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు బిల్లులు చెల్లించి సహకరించాలి

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక కారంపూడి రోడ్డు లోని విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ రవితేజ విద్యుత్ వినియోగదారులకు పలు సూచనలు చేశారు. కరెంటు బిల్లు ఇచ్చిన 15 రోజులలోపు చెల్లించాలని లేకుంటే ఎటువంటి నోటీసు లేకుండా సర్వీసు తొలగిస్తారని అన్నారు. మీటర్లు పై అంతస్తుల్లో ఉంటే వాటిని గ్రౌండ్ ఫ్లోర్‌కి మార్చుకోవాలన్నారు. అదేవిధంగా ఒకే ఇంట్లో రెండు మీటర్లు ఉండరాదు అలా ఉన్నట్లయితే వినియోగదారులు స్వచ్ఛందంగా రెండవ మీటర్ను తిరిగి అప్పగించవలెను. కరెంటు బిల్లు ఇచ్చిన 30 రోజులు లోపు బిల్లు కట్టని యెడల సర్వీసు కనెక్షన్ తొలగించి, 15 రోజుల నోటీసు ఇచ్చి మీటరు తొలగించబడును. మీటరు కావలసిన యెడల పాత మీటరు ఇవ్వబడదు. తిరిగి కొత్త మీటరుకి దరఖాస్తు చేసుకొనవలెను. నిబంధనలకు విరుద్ధంగా కరెంటు మీటర్లు వాడరాదన్నారు. అటువంటి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని పెనాల్టీలు విధిస్తారని తెలియజేశారు. సకాలంలో విద్యుత్తు విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే ఆలోచన మానుకోవాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి నివేదిక పంపిస్తామని సాక్షాత్తు సీఎం జగన్‌మోహన్ రెడ్డి చెప్పటం సరికాదని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్ అన్నారు. శుక్రవారం ఎన్ఆర్‌టీ సెంటర్‌లో గల సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 14 శాతం రిజర్వేషన్ ఉన్న బీసీ సామాజిక కులస్తులను 6 ఆరు శాతం రిజర్వేషన్ ఉన్న ఎస్టీ జాబితాలో ఏ విధంగా కలుపుతారని ఆగ్రహ వ్యక్తం చేశారు. ఆనాడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన విధంగానే చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీల ఓట్ల కోసం కాకుండా కులాల కుంపట్లు సృష్టించడం కోసమే ఈ విధంగా చేస్తున్నారని మండిపడ్డారు. స్థానిక తాహశీల్దార్ కార్యాలయం ఎదుట మహాధర్నా కార్యక్రమంతో పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ నాయకులు, ఉపాధ్యాయులు, మేధావులు యువత పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-అమరావతి : ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి అన్నారు. అమరావతి మండల పరిధిలోని లింగాపురం, జిడుగు, మల్లాది, అమరావతి, యండ్రాయి, నరుకుళ్లపాడు గ్రామాల్లో శుక్రవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అరటి, మొక్కజొన్న, మిర్చి పొలాలను పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోపి మాట్లాడుతూ ఎకరానికి మొక్కజొన్న రైతులు రూ.70 వేలు, అరటితోట రైతులు రూ.2 లక్షలు పెట్టుబడి పెట్టి చేతికొచ్చే పాటికి అకాల వర్షాలతో రైతులు నష్టపోయారని ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారాన్ని అంచనా వేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారికి అందించారు. ఈ కార్యక్రమంలో నాగభార్గవ్ తాడేపల్లి, ముప్పేర ఉదయ్ శంకర్, పసుపులేటి తిరుపతిరావు, రెబ్బవరపు జాను, దేశాల అనిల్, రైతు నాయకులు గోవింద్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

బాల అంకమ్మ తల్లికి ఎమ్మెల్యే పూజలు

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని మునుగోడు గ్రామ ఎస్టీ కాలనీలో కొలువై ఉన్న శ్రీ బాల అంకమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవంలో పెదకూరపాడు శాసనసభ్యుడు నంబూరు శంకరరావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో ఉండాలని అన్నారు.

పశు పెంపకంపై మక్కువ పెరుగుతుంది

విశాలాంధ్ర-దుర్గి : పశు ప్రదర్శన ఏర్పాటు వలన రైతులకు పశుపోషణ పట్ల మక్కువ పెరుగుతుందని పశువైద్యాధికారి దిలీప్ అన్నారు. పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో స్థానిక పశువైద్యశాలలో శుక్రవారం లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. పలు గ్రామాల నుంచి రైతులు తమ లేగదూడలను ప్రదర్శనకు తీసుకొచ్చారు.

ఒత్తిడికి దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-పర్చూరు: పరీక్షల సమయంలో పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడికి దూరంగా ఉండాలని మండల విద్యాధికారి డి.నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని నాగులపాలెం బాలికల గురుకుల పాఠశాల, బధిరుల పాఠశాల, వైఆర్ హైస్కూలులో శుక్రవారం రోటరీ ఆధ్వర్యంలో పర్చూరుకు చెందిన నర్రా వెంకట్, లక్ష్మీసుధ ఆర్థిక సహకారంతో పరీక్ష కిట్లను పంపిణీ చేశారు. ఎంఈఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ పరీక్షలపై అవగాహన ఉండాలని, నూతన విద్యావిధానానికి అనుగుణంగా పరీక్షల నిర్వహణ ఉంటుందని తెలిపారు. దాతలు వెంకట్, లక్ష్మీసుధ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. రోటరీ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసురావు దాతలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, ప్రతినిధులు కోటా శ్రీనివాసరావు, కాసా అశోక్, తేళ్ళ రమేష్‌చంద్ర, పాటిబోలు వెంకన్న, తోకల కృష్ణమోహన్, కొల్లా సుబ్బారావు, కొల్లా నరేంద్రకుమార్, పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

వైభవోపేతంగా ఆలయ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామంలో పోలేరమ్మ, నాంచారమ్మ, గంగానమ్మ, పోతురాజు స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆగమ పండితులు, పంచ శతాధిక ప్రతిష్టాచార్యులు, గూడూరు మోహన్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి శాప్‌నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ బాచిన కృష్ణచైతన్య, సీనియర్ నాయకులు బాచిన చెంచుగరటయ్య పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు చైతన్యకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పదివేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంతమాగులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ చింతల.పేరయ్య, కొమ్మినేనివారిపాలెం సొసైటీ అధ్యక్షులు దరిశి రామకృష్ణయ్య, దూళిపాళ్ల బుల్లిరామయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో చేరేందుకు ఆన్‌లైన్ దరఖాస్తులు

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని గుంటుపల్లిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 6వ తరగతి, ఇంటర్‌లో చేరేందుకు ఈనెల 27వ తేదీ నుండి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని కేజీబీవీ ప్రిన్సిపాల్ సరళకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు ఇంటర్మీడియట్లో 40 సీట్లు ఉన్నాయన్నారు. బడి బయట పిల్లలు, బడి మధ్యలో మానేసిన వారు, అనాధలు, అంగవైకల్యం కలవారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోనుటకు అర్హులన్నారు. ఈ నెల 27నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే 9110369460,7780225478 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండల కేంద్రమైన పంగులూరులోని మండల ప్రాథమికోన్నత పాఠశాలలో ఇంకొల్లుకు చెందిన సురక్ష హాస్పిటల్ నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి షుమారు 120 మంది రోగులు హాజరయ్యారు. వైద్యులు అన్నవరపు సాంబయ్య వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరికీ వారం రోజులకు సరిపడా మందులను ఉచితంగా అందజేశారు. షుగరు, బీపీ పరీక్షలు ఉచితంగా చేశారు. సాధారణ వ్యాధులైన గ్యాస్ట్రబుల్, బిపి, తలనొప్పి, ఎముకలు, కీళ్ల వ్యాధులకు ఒపి చూశారు. సురక్ష హాస్పిటల్ ఫార్మసిస్ట్ వి.శ్రీనివాస రావు,ల్యాబ్ టెక్నీషియన్ కె.అరుణ, వీఆర్ఓ ఏ.కొండారెడ్డి పాల్గొన్నారు.

అనురాధ విజయంతో టీడీపీలో ఉత్సాహం

విశాలాంధ్ర - యద్దనపూడి : ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా అనురాధ పోటీ చేసి 23 ఓట్లతో విజయం సాధించటంతో టీడీపీ క్యాడర్‌లో ఉత్సాహం నెలకొంది. మండలంలోని యద్దనపూడి గన్నవరం అనంతవరం తదితర గ్రామాల్లో బాణసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. కేవలం 19 మంది ఎమ్మెల్యేల బలం మాత్రమే ఉన్న టీడీపీకి 23 మంది ఎమ్మెల్యేల ఓట్లు పడ్డాయి. ఊహించని విధంగా అనురాధ ఎమ్మెల్సీగా విజయం సాధించడంతో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ, షేక్ బాజీ, సూరిశెట్టి శ్రీనివాసరావు, నిమ్మల సాంబశివరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర - బాపట్ల : సూర్యలంక కేంద్రీయ విద్యాలయలో ఒకటో తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకు ప్రవేశానికి మార్చి 27 నుండి ఏప్రిల్ 17వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని విద్యాలయ ప్రిన్సిపల్ బి.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 31వ తేదీ నాటికి ఆరు సంవత్సరాలు నిండిన చిన్నారులు ఒకటో తరగతి ప్రవేశాలకు అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు కేంద్రీయ విద్యాలయ వెబ్సైట్లో https://kvsonlinea dmission. kvs.gov.in చూడవచ్చని, చీరాల బాపట్ల ప్రాంతం లోని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

దళితులపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు

విశాలాంధ్ర - చీరాల : దళితులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి కరువైందని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని అన్నారు. చీరాల తహసీల్దార్ కార్యాలయం వద్ద దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో తుని మండలం శృంగవరపు కోటలో దళితులను పూచకోత కోసిన ముష్కరులను కఠినంగా శిక్షించాలని నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ జిలాని మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకూ దళితులు, మైనారిటీలు, బీసీలపై హత్య అత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రతిరోజు దేశంలో ఎక్కడో అక్కడ దళితులు, ముస్లిం మైనారిటీ పై దాడులు జరుగుతూనే వున్నాయని అన్నారు. గురువారం తుని మండలం శృంగవరపుకోటలో ఒక దళితునిపై కిరాతకంగా దాడిచేసి గొంతు కోసి చంపారని, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ రషీద్, షేక్ బుజ్జి, ఇబ్రహీం, జిలాని, హబీబ్, బాషా, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాలతో పాలనలో నూతన ఒరవడి: ఎంపీ

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్రంలో గ్రామ సచివాలయాల ఏర్పాటుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో నూతన ఒరవడి తీసుకువచ్చారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు. రేపల్లె మండలంలోని పేటేరు గ్రామంలో శుక్రవారం రూ.3 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పారదర్శక పాలన అందించడానికి సచివాలయ వ్యవస్థను తెచ్చారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యా రంగంలో ముఖ్యమంత్రి సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. పాఠశాలల్లో ఎలిమెంటరీ స్థాయి నుంచి ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదే అన్నారు. పేటేరు గ్రామంలో గత నాలుగు సంవత్సరాల్లో రూ.4.28 కోట్లలతో పలు అభివృద్ధి పనులు చేశామన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా రూ. 28 కోట్లు ప్రభుత్వం అందించిందన్నారు. గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తించుకుని రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన కోరారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టినా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల భద్రత కోసం 5 వేల నైట్ వాచ్‌మెన్ పోస్టులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసారన్నారు. ఈ సంవత్సరం పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను రూ.70 లక్షలతో తయారు చేసి పంపిణీ చేశామన్నారు. కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విలువలు నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలకు18యేళ్లు నిండే వరకు వివాహం చేయవద్దని హెచ్చరించారు. పిల్లలు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలన్నారు. బాలింతలు అంగన్‌వాడి కేంద్రాలకు వెళ్లి పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. ఈ మేరకు పేటేరు గ్రామంలో రూ. 75 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని రూ.21 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని రూ. 31.59 లక్షలతో నిర్మించిన క్లస్టర్ భవనాన్ని, నాడు నేడు క్రింద రూ. 60 లక్షలతో చేపట్టిన పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, పెటేరు గ్రామ పంచాయతీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ రవికిరణ్, నాయకులు సుదర్శనరావు, హరినాథ్ బాబు, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

మిస్సింగ్ మొబైల్స్ ట్రేస్ సర్వీస్ సక్సెస్

- 645 మిస్సింగ్ మొబైల్స్ బాధితులకు అందజేత
- వాట్సప్ సర్వీస్ నెంబర్‌తో నేరుగా ఫిర్యాదు: ఎస్పీ వకుల్‌జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో ఈ ఏడాది జనవరి మాసం నుంచి ఎస్పీ వకుల్ జిందాల్ అందుబాటులోకి తెచ్చిన మిస్సింగ్ మొబైల్ ట్రేస్ సర్వీస్ సక్సెస్ అయ్యింది. మూడు నెలల వ్యవధిలో 645 మిస్సింగ్ మొబైల్స్‌ను ట్రేస్ చేసి బాధితులకు అప్పగించినట్లు ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. తన కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రపంచం గురించి తెలుసుకోవడానికి ప్రపంచానికి పరిచయం కావడానికి అరచేతిలో ఉండే స్మార్ట్ ఫోన్ దోహదపడుతుందన్నారు. స్మార్ట్‌ఫోన్‌లలో ముఖ్యమైన సమాచారాన్ని, వ్యక్తిగత సమాచారాన్ని పొందుపరుస్తూ ఉంటారని స్మార్ట్‌ఫోన్‌ను పొరపాటున ఎక్కడైనా పోగొట్టుకుంటే చాలా ఇబ్బందులు పడాల్సివస్తుందన్నారు. ఈ నేపథ్యంలో మొబైల్ మిస్సింగ్ ఫిర్యాదులు స్వీకరించడం కోసం ఐటీకోర్ సిబ్బందితో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్ పోగోట్టుకున్న బాధితుల కోసం ప్రత్యేక సర్వీస్ పిటీషన్‌లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. బాధితులు పోలీస్ స్టేషన్‌కు రాకుండా వారు ఉన్న చోటు నుంచి ఫిర్యాదు చేసే విధంగా జనవరిలో 8978777833 అను వాట్సాప్ సర్వీస్ నెంబర్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఆ నెంబర్‌కు హాయ్ అని మెసేజ్ చేయటమే అన్నారు. మెసేజ్ చేసిన వెంటనే మీకు లింక్‌తో కూడిన మెసేజ్ వస్తుందని లింక్ ఓపెన్ చేసి మీ వివరాలను తెలియజేసి అప్లికేషన్ సబ్మిట్ చేయాలని సూచించారు. ఇచ్చిన సమాచారం ఆధారంగా ఐటి కోర్ సిబ్బంది మొబైల్ ఫోన్ ట్రేస్ చేసి మీ పరిధిలోని పోలీస్ అధికారుల ద్వారా మీకు సమాచారం అందిస్తున్నట్లు తెలిపారు.

మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: సీపీఐ

విశాలాంధ్ర - సంతమాగులూరు : మండలంలో గత నాలుగు ఐదు రోజుల నుండి అకాల వర్షాలతో తీవ్ర గాలులతో బొప్పాయి అరటి మిరప తీవ్రంగా దెబ్బ తినటంతో సీపీఐ మండల కార్యదర్శి ఖాదర్ బాషా శుక్రవారం కొమ్మలపాడు గ్రామంలో తడిసిన మిరప పరిశీలించారు. రైతాంగం ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికందే దశకు అకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయని నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. లక్షల రూపాయల అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంట చేతి కందే సమయంలో నష్టాన్ని మిగిల్చాయని వెంటనే ప్రభుత్వం తగు చర్యలు చేపట్టి వ్యవసాయ అధికారులు ఉద్యానవన శాఖ సర్వేలు చేసి నష్టపోయిన రైతాంగానికి ఆదుకోవాలని కోరారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కృష్ణ చైతన్య

విశాలాంధ్ర - సంతమాగులూరు : అకాల వర్షాలకు గత రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు బొప్పాయి అరటి మిర్చి పంటలు తడిసి పూర్తిగా దెబ్బతినటంతో రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య దృష్టికి మండలంలోని రైతాంగం తేవటంతో శుక్రవారం కొమ్మలపాడు గ్రామంలో దెబ్బతిన్న బొప్పాయి అరటి మిరప పంటలను పరిశీలించారు. ఎకరా 50 వేల రూపాయలకు కౌలుకు తీసుకొని మిరప పంటను వేసి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట చేతికి అందే దశకు వచ్చేసరికి అకాల వర్షాలతో పూర్తిగా బొప్పాయి అరటి నేలమట్టమయ్యాయన్నారు. అదే విధంగా మిరప పూర్తిగా కల్లాలలో తడిసిపోవడంతో తీవ్రంగానష్టం వాటిల్లిందన్నారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, తడిసిన పంటను కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని వైసిపి ఇన్చార్జ్ చైతన్య ముందు మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహబూబ్ జానీ ఖాదర్ మస్తాన్ వి.మస్తాన్‌వలి మండల నాయకులు చింతా రామారావు, ఓరుగంటి కోటిరెడ్డి, జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, మక్కెన జగదీష్, సుభాని పాల్గొన్నారు.

కైతేపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

విశాలాంధ్ర - రేపల్లె : పశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయంచాలని సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు మండలి అంజయ్య తెలిపారు. మండలంలోని కైతేపల్లి గ్రామంలో శుక్రవారం ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లా డుతూ పశుసంవర్ధక శాఖ తరుపున జాతీయ గాలి కుంటూ వ్యాధి నివారణ కార్యక్రమం శనివారం నుండి ఏప్రియల్ 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గం లో రైతులు పశుపోషకులు నాలుగు నెలల వయస్సు దాటిన దూడల నుండి ప్రతి పశువుకు, చూడి గేదెలు ఐతే 8 నెలలు వున్నా పశువులకు టీకాలు వేయించుకోవాలని తెలిపారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది ప్రతి గ్రామం లోను టీకాలు వేస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకుని గాలికుంటూ వ్యాధి నుంచి పశువులను కాపాడుకోవాలని కోరారు. సిబ్బంది టీకాలు వేయటానికి ఒక్క పశువుకు ఒక సూదిని మాత్రమే వాడాలని 5 పశువులకు ఒక సిరంజ్ ని మార్చాలని వాక్సిన్ కోల్డ్ చైన్ మైంటైన్ అయ్యేలా చూసుకోవాలని తెలిపారు. ఉదయం 6:30 గంటలకు వాక్సినేషన్ చెయ్యటం మొదలు పెట్టి 10 గంటలు లోపు పూర్తి చేయాలని సాయంత్రం 4 నుంచి 5 గంటలు వరకు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ పశువైద్య శిబిరంలో 15 తెల్ల పశువులకు 65 గేదెలుకు ,70 గొర్రెలు కు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బొబ్బర్లంక పశువైద్యాధికారి డాక్టర్ పి. మీనాక్షి దేవి, గోపాలమిత్రలు శివ కృష్ణ, వర్ధన్, రైతులు పాల్గొన్నారు.

టీబీ డే సందర్భంగా పట్టణంలో ర్యాలీ

విశాలాంధ్ర - చీరాల : రెండు వారాలకు మించి దగ్గు,బరువు తగ్గడం,రాత్రి పూట చలితో కూడిన జ్వరం,ఆకలి మందగించడం వంటి లక్షణాలు కనబడితే వెంటనే టీబీ పరీక్ష చేయించుకోవలని డాక్టర్ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం టీబీ డే సందర్భంగా పట్టణంలో డాక్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ యాకోబు,ఏసురాజు,రమేష్,శేషు కుమార్,వర్షాధార,శ్రీ లక్ష్మీ,భవ్య, నీలిమ, శ్రీనివాసరెడ్డి,ఏవో లలిత, ఏఎస్ఎం అరుణ జ్యోతి, జ్యోతి, సంధ్య, ధనమ్మ, మబుల్లా, ప్రవచన, విజయ, వరలక్ష్మి,తులసి,విశ్రాంతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు క్యాన్సర్‌పై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - చీరాల : మహిళలు రొమ్ము క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్, అండాశయ క్యాన్సర్‌లపై అవగాహన కలిగివుండాలని డాక్టర్ రామకృష్ణ రెడ్డి అన్నారు. చీరాల ప్రభుత్వ వైద్యశాలలో హెచ్ సిజీఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ ఒంగోలు వారి సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ శిబిరం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతినెల నాలుగవ శుక్రవారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం చీరాల ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహి స్తున్నామని చీరాల పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని అన్నారు. స్త్రీలకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్నామని, మగవారికి పొగాకు,ఖైనిల నుండి సంక్రమించే క్యాన్సర్ లని ముందుగానే గుర్తించి వాటిని ఎదుర్కోవడం ఎలా అనే అంశంపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. క్యాన్సర్‌ను జయించి జీవితంలో బాగుండాలనే సదుద్దేశంతో ఈ ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూ టివ్ సిహెచ్ శరత్ బాబు పాల్గొన్నారు.

సూర్యనారాయణ చిత్రపటానికి నివాళులు



విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : తెలుగుదేశం మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వరరావు తండ్రి సూర్య నారాయణ సంస్కరణ సభలో పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి సీనియర్ నాయకులు గాదె మధుసూదన్ రెడ్డి తన అనుయీయులతో కలిసి సూర్య నారాయణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా బాపట్ల ఇంచార్జీ వేగేసే నరేంద్ర వర్మరాజు వడ్లమూడి వెంకటేశ్వర కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు వేజెండ్ల శ్రీనివాసరావు వెంకటేశ్వర కుటుంబాన్ని పరామర్శించి సూర్యనారాయణకు ప్రత్యేక నివాళులర్పించారు.

విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-మద్దిపాడు : ప్రకాశం జిల్లా మద్దిపాడు ప్రభుత్వ హై స్కూల్ నందు దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. షేక్ మహబూబ్ మాట్లాడుతూ దోస్తీ ఫౌండేషన్ స్థాపించి మొదటిసారిగా 120 మందికి ఈపరీక్షా మెటీరియల్ మీకు అందజేస్తున్నామని చెప్పారు.

ప్రత్యేక శ్రద్ధతో బోధన చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ కలిగి ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ హైస్కూల్ నందు ఉపాధ్యాయులతో స్థానిక పట్టణ సీఐ పి కృష్ణయ్య, ఎస్ఐలు, ప్రధానోపాధ్యాయులతో కలిసి ప్రత్యేక సదస్సును నిర్వహించారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 10వ తరగతి విద్యార్థులు వ్యసనాలకు అలవాటు పడి సరైన క్రమంలో నడవడికలు లేకపోవడంపై డిఇఓ రామారావు మండిపడ్డారు. భవిష్యత్ తరాలకు మార్గదర్శంగా ఉండవలసిన విద్యార్థులు చెడు బాట పడుతుంటే ఉపాధ్యాయులు మాకేం పట్టదు అన్నట్టు ఉండటంపై సర్వత్రా విమర్శలను ఎదుర్కొనవలసి ఉంటుందని రామారావు అన్నారు. సిఐ పి.కృష్ణయ్య మాట్లాడుతూ కౌమార దశలో ఉన్నటువంటి మగపిల్లలపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిని కేటాయించాలని వారి తల్లిదండ్రులతో కలిసి అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని, జీవన విధానాన్ని, విద్య పట్ల వారికి ఉన్న అనుమానాలను నివృతం చేస్తూ వారి భవిష్యత్తును గొప్ప సంఘ సంస్కర్తలుగా మార్చాలని సూచించారు. అలాగే ప్రధానోపాధ్యాయులు అల్లరి చేసే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించకపోవడం దురదృష్టకరమని పలువురు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా ఉపాధ్యాయులు వారికి ఉన్నటువంటి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావడం విశేషం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చేలా తీర్మానం హర్షణీయం

- మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి



విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : దళిత క్రైస్తవులను ఎస్సీల్లో చేర్చేలా అసెంబ్లీలో తీర్మానం చేయటం చారిత్రాత్మక నిర్ణయం అని మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దళితక క్రైస్తవులను ఎస్సీల్లో, బోయ, వాల్మీకి కులాలను ఎస్టీల్లో చేర్చాలనే నిర్ణయం హర్షణీయం అన్నారు. గతంలోనే నేను అసెంబ్లీలో ఈ విషయం ప్రస్తావించడం జరిగిందని దానికి అప్పటి సహచర శాసనసభ్యులు సలగల బెంజిమెన్ మద్దతు ఇవ్వడం జరిగిందని ఉదహరించారు. ఈ రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీలో ఆమోదింపజేసిన ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అలాగే బిల్లు ఆమోదించడానికి సహకరించిన ఏపీ శాసనసభ్యులకు అసెంబ్లీకి అభినందనలు తెలిపారు.

నేటి నుంచి పశువులకు గాలికుంటు టీకాలు

- పశువైద్యాధికారి రేచల్‌దివ్య

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని 20 గ్రామ పంచాయతీ నేటి నుంచి వచ్చే నెల 24వ తేదీ వరకు పశువులకు గాలికుంటు టీకాలు చేస్తున్నట్లు పశువైద్యాధికారి మేకతోటి రేచల్ దివ్య తెలిపారు. ఈ నెల 25న ఎర్రావారిపాలెం, 25 నుంచి 30 వరకు గణపవరం,27న పాత నందయపాలెం, 28 నుంచి 29 కొత్తనందాయపాలెం, 30 నుంచి 31 వరకు బుద్దాం,31 నుంచి ఏప్రియల్ 5 వరకు పెదగొల్లపాలెం, ఏప్రియల్ 1 నుంచి 3 వరకు చింతాయపాలెం 4 నుంచి 5 వరకు నల్లమోతువారిపాలెం, 6 నుంచి 8 వరకు యాజలి ,6 నుంచి 10 వరకు పెదపులుగువారిపాలెం,10 నుంచి 11 వరకు దుండివారిపాలెం,11 నుంచి 17 వరకు పేరలి, 12 నుంచి 13 వరకు దమ్మన్నవారిపాలెం,14న నాగరాజుపాలెం, 15న బోలయపాలెం,17 నుంచి 22 వరకు కర్లపాలెం,18 నుంచి 19 వరకు సమ్మెటవారిపాలెం,20 నుంచి 22 వరకు తుమ్మలపల్లి,23 న పేరలిపాడు, 24 నర్రావారిపాలెం వరకు గ్రామాలలో జరుగుతాయని చెప్పారు. ఆయా తేదీలలో ఆయా గ్రామాలలో జరిగే ఈ వైద్య శిబిరంను రైతులు వినియోగించుకోవాలని రేచల్ దివ్య కోరారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

అవార్డు గ్రహీతలకు సత్కారం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : స్వచ్ఛ సంకల్పంలో భాగస్వాములై సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకు ఇటీవల గుంటూరులో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ హెన్నీ క్రిస్టినా చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. అవార్డులు అందుకున్న ఈఓపిఆర్డి సిహెచ్.శేఖర్, ఆళ్ళమూడి సర్పంచ్ పెద్దిశెట్టి రాంబాబు, కార్యదర్శి ప్రదీప్‌కుమార్, కోనేటిపురం కార్యదర్శి అడిగోపుల వెంకటేష్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ విజయసారధి, వలంటీర్ వై.ప్రసాద్, ఎస్.వెంకటేశ్వరరావులను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డి.లలితకుమారి, జడ్పిటిసి సభ్యురాలు టి.ఉదయ భాస్కరి శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అవార్డులు అందుకున్న ఆళ్ళమూడి కోనేటిపురం గ్రామాలను ఆదర్శంగా తీసుకుని మండలాన్ని స్వచ్ఛ మండలంగా తీర్చిదిద్దాలని కోరారు.

ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : క్షయ వ్యాధిని అవగాహనతో నిర్మూలించవచ్చునని క్షయ వ్యాధిపై భయాందోళన చెందాల్సిన అవసరం లేదని మండలంలోని వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సిహెచ్. రామలక్ష్మీ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి రైల్వే గేటు వరకు ప్రజాప్రతినిధులు, అధికారులతో అవగామన ర్యాలీ నిర్వహించారు. క్షయ వ్యాధి నియంత్రించతగినదేనని అపోహలకు పోవద్దని వైద్యుల సూచనలు సలహాలు పాటించి నివారించుకోవచ్చని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డి.లలితకుమారి, జడ్పిటిసి సభ్యురాలు టి.ఉదయ భాస్కరి, హెల్త్ ఎడ్యుకేటర్ సాంబశివరావు, శ్రీనివాసరావు, మందా ప్రసాద్, బుల్లెమ్మ, రాజ్యలక్ష్మీ, ఐసిడిఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వాహన ధృవీకరణ పత్రాలు తప్పనిసరి

విశాలాంధ్ర - కర్లపాలెం : వాహనధృవీ కరణ పత్రాలు తప్పనసరిగా వెంట ఉంచుకోవాలని ఎస్సై శివయ్య తెలిపారు. కర్లపాలెం - గణపవరం రోడ్డులో శుక్రవారం వాహన తనిఖీ చేపట్టి పత్రాలు సక్రమంగా లేని వాహనాలకు అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారుడు తప్పనసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. నిదానమే ప్రధానం అని ఇంటి దగ్గర మన కుటుంబం ఎదురు చూస్తుందనే విషయాన్ని గుర్తించుకుని వాహనాలు నడపాలన్నారు.

గాలికుంటు నివారణకు టీకాలు

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నేటి నుండి వచ్చేనెల 24వ తేదీ వరకు పశువులలో వచ్చే గాలికుంటు నివారణకు ఉచితంగా టీకాలు వెయ్యనున్నట్లు మండల పశు వైద్య అధికారులు డాక్టర్ మహేశ్వర రావు,డాక్టర్ పావని కుమారి,డాక్టర్ వెంకటరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ టీకా 4 నెలల దూడ నుండి ఎనిమిది నెలల చూడి గేదెల వరకు వేయించుకోవచ్చు అన్నారు.వైద్యుల బృందం రైతుల ఇంటి వద్దకే వచ్చి పశువులకు టీకా వేయనున్నట్లు ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు.రైతు ఆధార్ కార్డు ఫోన్ నెంబరు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు.

ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : చిన్నారుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపిపి డి. లలితకుమారి పిలుపు నిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0 నుంచి 5 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న చిన్నారుల్లో రక్తహీనత, పౌష్టిహకార లోపం ఎదుగుదల లోపం ఉన్న చిన్నారులను తక్షణమే గుర్తించాలన్నారు. అలాంటి చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారంతో పాటు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సంపూర్ణ పోషణ, గోరుముద్ద పథకాల ద్వారా లబ్ధిదారులకు ఆహారాన్ని అందజేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలు నిజాయితీగా వ్యవహరించాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించాలరు. బాలింతలు, గర్భవతులకు పోష్టికాహారంతో పాటు సలహాలు, సూచనలు అందించి మాతా శిశుమరణాలు నిరోధానికి కృషి చేయాలని లలితకుమారి కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు టి. ఉదయ భాస్కరి, వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సిహెచ్. రామలక్ష్మీ, ఐసిడిసి సూపర్‌వైజర్ మాణిక్యం తదిరులు పాల్గొన్నారు.

వీరేంద్ర ఎక్స్‌పోర్ట్స్ గ్రానైట్ పరిశ్రమ ప్రారంభం

విశాలాంధ్ర-గిద్దలూరు : చీమకుర్తిలో దేవకి వెంకట సత్యనారాయణ సుశీలలు నూతనంగా ఏర్పాటు చేసిన వీరేంద్ర ఎక్స్‌పోర్ట్స్ గ్రానైట్ పరిశ్రమ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమానికి గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రానైట్ పారిశ్రామిక రంగంలో పేరు ప్రతిష్ఠలు పొంది ఆర్థికంగా వృద్ధి చెందాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జిల్లా క్రికెట్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా మొగిలిశెట్టి వివేకానంద, కార్యదర్శిగా పుల్లంశెట్టి శ్రీనివాసరావు, ట్రెజరీగా హనుమంతునిపాడు మండల గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ కత్తికిషోర్‌ను ప్రకాశంజిల్లా క్రికెట్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కత్తి కిషోర్‌ను ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్‌గా ఎన్నికైన సందర్భంగా హనుమంతునిపాడు మండల ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, కత్తి తిరుపాలు, వేసపోగు గురుప్రసాద్‌లు కలసి అభినందనలు తెలియ జేశారు. ట్రెజరర్‌గా ఎన్నికైన కత్తి కిషోర్ మాట్లాడుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన గ్రౌండ్ నిర్మిస్తామని మన జిల్లా నుంచి రంజీ టీంకు, మరియు స్టేట్ టీంకు, క్రీడాకారులు సెలెక్ట్ అయ్యే విధంగా క ృషి చేస్తామని తెలియజేశారు.క్రీడాకారుల నుండి డబ్బులు వసూలు చేసే వారితో జాగ్రత్తగా ఉండాలని ఏవైనా సందేహాలు ఉంటే 7013260949 ఈ నెంబర్‌కి ఫోన్ చేయగలరు.

అనురాధ గెలుపు ప్రజా విజయం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మంచుమర్తి అనురాధ గెలుపొందడం ప్రజా విజయం అని హనుమంతునిపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి హర్షం వక్తం చేసినారు. అనురాధకు వైసీపీ ఎమ్మెల్యేలు మద్దతు ఇచ్చారంటే సీఎం జగన్‌పై ఎమ్మెల్యేలకు అసంతృప్తి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలన్నారు.

ఇష్టపడి చదివితే విజయం వెన్నంటే

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఇష్టపడి చదివితే విజయం మీ వెన్నంటే ఉండి విజయతీరాలకు చేరుస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ రామాంజనేయులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కొనకనమిట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పాఠశాల వార్షికోత్సవం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభలో అధ్యక్షత వహించి మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాలను ముందు ఉంచుకొని చదివి నూటికి నూరు శాతం ఫలితాలు సాధించి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.